

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 26 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 27, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# దైవ సన్నిధిలో.. దేశ ప్రధాని !





● ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడిన క్రిస్మస్ వేడుకలు ● ప్రపంచ సోషల్ మీడియాను కుదిపేసిన క్రీస్తు జన్మదిన వేడుకలు ● క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందంగా గడిపిన ప్రపంచంలోని ప్రధాన నాయకులు ● సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పవిత్ర ప్రార్థనలో పాల్గొన్నారు ● క్రిస్మస్ వేడుకల్లో పలుచోట్ల తీవ్ర అపశృతులు ● భారత రాజ్యాంగం సర్వ మతాలకు సమాన ప్రాధాన్యతను కల్పించింది ● 2025లో ఘోరమైన శ్రమలను అనుభవించిన క్రైస్తవ సమాజం ● చాలాచోట్ల భయాందోళనల మధ్య క్రిస్మస్ వేడుకలు జరుపుకున్న క్రైస్తవులు ● దేశ ప్రజలకు హుందాగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ ● దేశ సమానత్వానికి నాంది పలకాలనేదే లౌకికవాదం ● డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశంలో సర్వ మతాలకు సమాన ప్రాధాన్యత దక్కాలని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.ఢిల్లీలోని ప్రధాన కేథలిక్ సంఘంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మందిరావరణంలో జరిగిన క్రిస్మస్ ఆరాధనను ఆస్వాదించారన్నారు.దేశ ప్రజలతో పాటు ప్రపంచ దేశాలకు ప్రత్యేకమైన సాంకేతాన్ని ఇవ్వడం కోసం 2025 క్రిస్మస్ వేడుక ప్రత్యేకంగా నిలువబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా 2025 సంవత్సరంలో క్రైస్తవులు కఠోరమైన

- మిగతా 2లో..



## పాత్రికేయ వృత్తికి ప్రమాదం పొంచి ఉంది

ప్రభుత్వ జీవోను వ్యతిరేకిస్తున్న రాష్ట్ర ప్రెస్ క్లబ్ కార్యవర్గం

జర్నలిస్టులపై ప్రభుత్వానిది కపట ప్రేమేనా

3

## మన్మోహన్ సింగ్‌కు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):



మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఘనంగా నివాళి అర్పించారు. మన్మోహన్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి సిఎం తదితరులు నివాళులు అర్పించారు. ఈ క్రయక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డిలు ఉన్నారు.

## ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

కనీవినీ ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహా జాతర

శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా గద్దెల పునర్నిర్మాణం

మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..

ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..

ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..

సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..

పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం..

30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల్లోని విశేషాలకు శిల్ప రూపం..

అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

2





## సమానత్వాన్ని చాటడమే క్రిస్మస్ వేడుక

నూతన గ్రామ పంచాయతీలో మొట్టమొదటి క్రిస్మస్ వేడుక బ్లాంకెట్ల పంపిణీ

క్రిస్మస్ వేడుక సాక్షిగా అందరం సేవా కార్యక్రమంలో పాల్గొనాలి

వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# నిరంతర సేవ కార్యక్రమంలో నిమగ్నులుకండి

**యేసుక్రీస్తు చూపించిన మార్గాలను తూచా తప్పకుండా పాటించండి**
**తోచిన సహాయం చేయడం స్థాయికి మించిన గొప్పతనం**
**బ్లాంకెట్ల పంపిణీతో సేవా స్ఫూర్తి డాక్టర్ బరిగెల శివ**




**ఐనవోలు జై భీమ్ న్యూస్:-**

యువత సేవ కార్యక్రమాల్లో నిమగ్నులు కావాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు.గురువారం క్రీస్తు పుట్టిన జననం సందర్భంగా హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం వెంకటాపురం గ్రామంలో చర్చి పాస్టర్ పాల్, మేరీ ఆధ్వర్యంలో జీఎస్ జేఎస్ జె మినిస్ట్రీల సహకారంతో క్రిస్మస్ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ పాల్గొని పేద ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సహాయం అందించడం ద్వారా సమాజంలో బాధపడుతున్న వారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చర్చి సభ్యులు, జీఎస్ జేఎస్ జే ప్రతినిధులు, జై భీమ్ సంస్థల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాజకీయ ముసుగులో రౌడీయిజం సహించం

**రప్పారప్పా అంటూ జంతుబలులు..రక్తాభిషేకాలా**
**ఇలాంటి దుర్మార్గాలను సహించబోం**
**జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు**

**తిరుపతి,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

హత్య చేసే వారికి పోస్ట్‌మార్టం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. శుక్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో చేసే నేరాలు అంగీకరించేది లేదన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హయాంలో మళ్ళీ రౌడీయిజం పెరిగిందని... అదే సరైనదని ఇంకా వాళ్ళు నమ్ముతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా... అని పోస్టర్లు వేసి బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని.. ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ వదిలి పెట్టను అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు చెలరేగిపోతున్నారని.. దీన్ని అంగీకరించమని స్పష్టం చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు. కూటమి వాళ్ళు చేయరని.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంతా అప్రమత్తంగా ఉండాలని.. టీటీడీ, పోలీసులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. తిరుపతిని నేరాలు లేని సిటీగా చూడాలని... తిరుపతి ఒక ఫ్యూచర్ సిటీ అంటూ వెల్లడించారు. ఇక్కడ నోరు పారేసుకున్న, ఇష్టారాజ్యంగా చేసినా వదిలిపెట్టనని వార్న్ చేశారు. ఇక్కడే పుట్టిన తనకు, ఇక్కడి అన్ని విషయాలు తెలుసన్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉండే ప్రాంతమని... ఈ ప్రాంత పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఇక్కడ కుప్పిగంతులు వేయాలనుకున్నా వారి ఆటలు సాగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# సమానత్వాన్ని చాటడమే క్రిస్మస్ వేడుక

**నూతన గ్రామ పంచాయతీలో మొట్టమొదటి క్రిస్మస్ వేడుక బ్లాంకెట్ల పంపిణీ**
**క్రిస్మస్ వేడుక సాక్షిగా అందరం సేవా కార్యక్రమంలో పాల్గొనాలి**

**జై భీమ్ న్యూస్ (ఐనవోలు)**



సేవా కార్యక్రమాలకు క్రిస్మస్ వేడుకలను వేడుకలుగా తీసుకోవాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు.హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం నందనం గ్రామం నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు అనంతరం నందనం గ్రామంలో మొట్టమొదటిసారి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫాదర్ షెడ్రక్ విజయ్ ఆధ్వర్యంలో విశేషంగా నిర్వహించారు. చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పేదలు, వృద్ధులు,అవసరమైన వారికి బ్లాంకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా హాజరైన జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ "ప్రపంచంలో అత్యంత గొప్పగా జరుపుకునే పండుగ క్రీస్తు పండుగ. ఈ పండుగకు మతం కులం అనే తేడా లేదు.యేసయ్య జననం ప్రేమ,శాంతి,సేవ, క్షమ మనుష్యత్వానికి మార్గదర్శకం. పేదల పక్కన నిలబడటం, అవసరంలో ఉన్నవారికి తోడుగా ఉండటం అదే నిజమైన భక్తి" అని అన్నారు.అలాగే ప్రతి ఇంట్లో ప్రేమ,శాంతి నెలకొనాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి ఐనవోలు ఎస్సై శ్రీనివాస్,గ్రామ నూతన సర్పంచ్ జట్టబోయిన రాజు, పాస్టర్ అనిల్ కుమార్, స్రవంతి ఉప సర్పంచ్ మారుపట్ల జయ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మారుపట్ల దేవదాస్,బరిగెల ఎలియా,బుర్ర రాజశేఖర్ గౌడ్, అరెల్లి అరుణ్,ఇస్రము నరేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దైవ సన్నిధిలో దేశ ప్రధాని

మొదటి పేజీ తరువాయి

శ్రమలను ఎదుర్కొన్నారని వాటి వల్ల మత ప్రచారం చేస్తున్నారని కొత్త నేపాన్ని క్రైస్తవులపై వృద్ధి వాళ్ళ స్వేచ్ఛను కోల్పోయేలా సమానత్వాన్ని కోల్పోయేలా ఆస్తులను కోల్పోయేలా సంఘాలను ధ్వంసం చేయబడేలా ఆత్మ గౌరవాన్ని కోల్పోయేలా ప్రాణాలను సైతం కోల్పోయేలా విపరీతమైన దాడులు జరిగాయన్నారు.లెక్కలేనంతమంది ప్రధాన సంఘ కాపరులు పలు రాష్ట్రాల్లో కేసులపాలై జైలు జీవితాలను అనుభవిస్తున్నారన్నారు.మరికొంతమంది ప్రధాన సంఘ కాపరులు హత్య చేయబడినారని గుర్తు చేశారు.ఇదంతా కేవలం ఒక ప్రైవేట్ సంస్థ 100 సంవత్సరాల ఉత్సవాలను పురస్కరించుకొని చేయబడిన దాడులేనని దేశంలోని క్రైస్తవులంతా భావిస్తున్న సందర్భాలలో ప్రపంచ క్రైస్తవమంతా ఒక్కసారిగా భారత్ లో జరుగుతున్న దాడులను గుర్తించాయన్నారు.దేశ ప్రధానిగా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ఒక్క సాంకేతాన్ని బలపరిస్తే దేశమంతా పాటించే విధంగా ప్రజలు అనుసరిస్తున్న సందర్భాల్లో సాక్షాత్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం అనేది క్రైస్తవులకు రక్షణగా నిలువబోతుందా వేచి చూడాలన్నారు.భారత రాజ్యాంగం ప్రసాదించిన అద్భుతమైన వరాలలో భారతదేశంలో సర్వ మతాలకు సమానమైన ప్రాధాన్యత ఉందని సుమారు 50 సంవత్సరాల పైబడి లౌకిక భారతదేశంలో ముందుకు సాగుతున్నామని దానివల్ల అన్ని మతాల ప్రజలు వాళ్ళ వాళ్ళ దేవుళ్లను స్వేచ్ఛగా ఆనందంగా ఆరాధించుకుంటున్నారని తెలిపారు.రాజకీయ పరిణామాలు మారుతున్న సందర్భాల్లో ప్రైవేట్ సంస్థల ఒత్తిళ్లు పెరుగుతున్న సందర్భాల్లో మతాల మధ్య విద్వేషాలు ప్రజల మధ్య రాగద్వేషాలు పురికోల్పబడి దేశంలోని క్రైస్తవ సమాజంపై ఒక్కసారిగా దాడి జరిగిందన్నారు.ప్రభుత్వాల బలం లేదు ప్రజాస్వామ్యవాదుల సహాయం లేదు పైగా ఎదురు దాడి చేసే శక్తి సామర్థ్యాలు లేక కేవలం ప్రార్థన అనే శక్తితో క్రైస్తవులు శాంతియుతమైన వాతావరణంపై ఆధారపడ్డారు తప్ప ఎక్కడ దాడులకు ప్రతిదాడులు చేసినట్లు చరిత్రలు లేవన్నారు.ప్రస్తుతం దేశంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రధాని మోడీ ప్రార్థనలలో పాల్గొన్నారని ప్రముఖ ఇంటర్నేషనల్ చానల్స్ ప్రచారం చేస్తున్నయన్నారని అదే సమయంలో దేశ ప్రజలకు సోషల్ మీడియా వేదికగా ఏఐసీసీ ప్రధాన నాయకుడు రాహుల్ గాంధీ హుందాగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారని అభినందించారు.క్రిస్మస్ పర్వదినాన దేశ అభివృద్ధి కోసం దేశ పరిరక్షణ కోసం సర్వ మానవాళి సమానత్వం కోసం ప్రార్థనలు చేసిన క్రైస్తవ సంఘ కాపరులు క్రైస్తవ విశ్వాసులను అభినందించాలన్నారు.ప్రస్తుత క్రిస్మస్ వేడుకల్లో దేశవ్యాప్తంగా చాలా మందిరాలలో అల్లరిమూకలు చొరబడి మందిరాలను కాల్చివేస్తూ దాడులు చేస్తూ క్రిస్మస్ వేడుకలను జరుపుకోకుండా విపరీతమైన అడ్డంకులు సృష్టించారని ప్రధానంగా చత్తీస్గఢ్ రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతమైన రాయపూర్ లాంటి ప్రాంతంలో ప్రధాన సంఘాన్ని ధ్వంసం చేయడమే కాకుండా క్రిస్మస్ వేడుకలను జరుపుకోకుండా నానా రకాల అడ్డంకులు సృష్టించి దాడులు చేసినట్లుగా వాటికి సంబంధించిన ఆధారాలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయన్నారు.ప్రభుత్వాల నుండి ఏ విధమైన లాభాలను ఆశించకుండా స్వతహాగా క్రైస్తవ సంఘాలను నిర్మించుకొని ప్రార్థనలు జరుపుకుంటున్న క్రైస్తవులపై ప్రత్యక్ష దాడులు పరోక్ష దాడులు మాత్రం అరికట్ట బడకపోవడం చాలా బాధాకరమన్నారు.రానున్న కాలంలోనైనా మతవిద్వేషాలకు స్వస్తి పలకాలని కోరారు.స్వయంగా దేశ ప్రధాని 2021 కరోణ సమయంలో క్రైస్తవ మందిరంలోనికి వెళ్లి ఏ విధంగానైతే ప్రార్థన చేశారో ప్రస్తుతం క్రిస్మస్ వేడుకల్లో కూడా అదే విధంగా ప్రార్థనలో పాల్గొని దేశ ప్రజలకు క్రైస్తవులకు ప్రత్యేక సాంకేతాన్ని అందించాలన్నారు.సాటి మనుషులను సాటి మతాలను ఉచ్చరించరాని పదజాలాలతో దూషించడం దాడులు చేయడం ఇకనైనా తగ్గించబడాలని తెలిపారు.మతాలను కించపరచి జాతులను కించపరిచి సమానత్వాన్ని విభజించి పలువురు ప్రముఖులు సాధించేది ఏమీ లేనప్పటికిని ఇంతకాలం వ్యక్తిగత స్వార్థాలు వ్యక్తిగత స్వలాభాలు వ్యక్తిగత ఆస్తుల సంపాదన వ్యక్తిగత స్థిరత్వాన్ని కాపాడుకోవడం కోసం మాత్రమే ఇలాంటి విద్వేష భరితమైన కుట్రలు జరిగాయని అందులో భాగంగానే దేశవ్యాప్తంగా చాలాచోట్ల మతవిద్వేషాలకు సంబంధించిన ప్రసంగాలు వినాల్సి వచ్చిందన్నారు.ఇకనుండైనా దేశంలో శాంతి భద్రతలకు సమాన హక్కులుగా కల్పించబడాలని వర్గ భేదాన్ని మతభేదాన్ని విద్వేష భేదాన్ని మానుకొని దేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు.రాజకీయపరమైన సంస్కరణల మార్పులను ఏ విధంగానైతే రాజ్యాంగబద్ధంగా పార్లమెంటులో మార్చుకుంటున్నారో అదేవిధంగా రాజ్యాంగం అనుగ్రహించిన సర్వ మానవాళికి సర్వ మతాలకు సమాన హక్కులు అనే చట్టాన్ని బలంగా రూపొందించి దేశ ప్రజల మధ్య రాగద్వేషాలు లేకుండా ప్రపంచ దేశానికి శాంతియుతమైన సమాధానాన్ని చేరవేయబడే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు.ప్రస్తుతం దేశం మత సామరస్య విషయంలో చాలా ప్రమాదంలో ఉందని దానివల్ల సాధారణ ప్రజలే ఎక్కువగా నష్టాలను అనుభవిస్తున్నారని దేశ ప్రజలకు దేశ క్రైస్తవులకు ప్రత్యేక రక్షణ చట్టాలు తేబడాలని క్రిస్మస్ పర్వదినం వేడుకగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుర్తుచేశారు.దేశ ప్రజలపై గౌరవం ఉన్న ప్రతి నాయకుడు ప్రజారక్షణ కోసం విధేయతను కనపరుస్తారని అట్టి విధేయతలో భాగంగానే దేశ ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత దాగుందని గుర్తించాలన్నారు.ప్రపంచవ్యాప్తంగా జరుపుకోబడిన క్రిస్మస్ వేడుకలలో హిందూ ముస్లిం క్రిస్టియన్ ఐకమత్యంగా క్రిస్మస్ కేకులను కట్ చేసుకోని వాళ్ల వాళ్ల అవినాబావ సంబంధాలను మెరుగుపరచబడే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చారన్నారు.దాంతోపాటు దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లోని ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు అధికారులు ప్రభుత్వాల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడమే కాకుండా నిర్వహించడమే కాకుండా ప్రత్యక్షంగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని వాళ్ల గౌరవాన్ని పెంచుకున్నారన్నారు.

# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

**కనీవినీ ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహా జాతర**
**శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా గద్దెల పునర్నిర్మాణం**
**మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..**
**ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..**
**ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..**
**సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..**
**పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం..**
**30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం..**
**అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క**

**ములుగు,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనీవిని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు.గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు. మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తీ అవుతాయి.మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయ వృత్తికి ప్రమాదం పొంచి ఉంది

**ప్రభుత్వ జీవోను వ్యతిరేకిస్తున్న రాష్ట్ర ప్రెస్ క్లబ్ కార్యవర్గం**
**జర్నలిస్టులపై ప్రభుత్వానిది కపట ప్రేమేనా**




**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:**

జర్నలిస్టుల అక్రెడిటేషన్ పాలసీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ ఓ నం.252 ను వ్యతిరేకిస్తూ... డెస్క్ జర్నలిస్టుల కు అక్రెడిటేషన్లు రద్దు చేయడం... పెద్ద సంఖ్యలో జర్నలిస్టుల అక్రెడిటేషన్ లను కుదించడం పై నిరసనగా, శనివారం (27.12.2025) అన్ని జిల్లాల కలెక్టరు కార్యాలయాల ముందు తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ.. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో.. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, ఉపాధ్యక్షుడు రమేశ్ హజారి, కోశాధికారి యోగానంద్, తేంజు ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, ఐ జె యు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్,హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.మల్లేశ్,సుదర్శన్ రెడ్డి, కోశాధికారి బాపూ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ మీడియా నుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు చేసిన ప్రకటన పాయింట్స్ రెండు కార్డుల సిద్ధాంతంతో జర్నలిస్టుల నడుమ చిచ్చు పెడితే సహించం.

**డెస్క్ జర్నలిస్టుల మీద ఎందుకు వివక్ష?..**

తెలంగాణ రాష్ట్ర సాధన లో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు కనీస గుర్తింపును కూడా రద్దు చేస్తారా? తెలంగాణ జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడానికి మరో పోరాటానికి టియు డబ్ల్యూజే టీజేఎఫ్ సదా సిద్ధం..

**అధ్యక్షులు అల్లం నారాయణ**

లోపభూయిష్టమైన జీవో 252 ను తక్షణమే ఉపసంహరించుకోవాలే..

కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన గత జీవో 239 ను రద్దు చేయడం.... తెలంగాణ జర్నలిస్టుల హక్కులను కాలరాయడమే...

డెస్క్ జర్నలిస్టులను అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి పగబట్టడం అన్యాయం..

– అల్లం నారాయణ

23 వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చిన ఘనత గత ప్రభుత్వానిదే...

నూతన తెలంగాణ రాష్ట్రంలో త్యాగాలు చేసిన జర్నలిస్టులందరికీ బేధం లేకుండా అక్రిడేషన్లు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్..

జర్నలిస్టుల జాతరలో పదివేల మందిలో జర్నలిస్టుల సంక్షేమ పాలసీని ప్రకటించిన కేసీఆర్..

ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలినాళ్లలోనే జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి..

సీనియర్ జర్నలిస్టులు రామచంద్రమూర్తి తదితర ప్రముఖుల ఆధ్వర్యంలో అకాడమీలో సీనియర్ జర్నలిస్టులతో చర్చించి పాలసీని నిర్ణయించిన. నాటి సీఎం కేసీఆర్..

డెస్క్ జర్నలిస్టులకు కూడా ప్రాముఖ్యతనిచ్చి అక్రిడేషన్లు ఇవ్వాలని, నాటి ముఖ్యమంత్రి గారితో సమావేశంలోనే నిర్ణయించడం జరిగింది..

మహిళా జర్నలిస్టుల భాగస్వామ్యం ఉండాలని 33% మహిళలకు కూడా కేటాయించిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానికి నాటి మీడియా అకాడమీదే..

నాటి కెసిఆర్ ప్రభుత్వంలో జారీ చేసిన 239 జీవో స్ఫూర్తి కి గండి కొట్టే విధంగా నేటి 252 జీవో ఉన్నది.. దానిని తక్షణమే రద్దు చేయాలి

నాడు కల్చరల్ రిపోర్టర్లకు, స్పోర్ట్స్ రిపోర్టర్లకు, ఇట్లా ప్రతి ఈ విభాగానికి ఆ విభాగానికి విడివిడిగా అక్రిడేషన్లు జారీ చేసినం. కానీ ఇప్పుడు అవన్నీ రద్దు చేయడం దుర్మార్గం..

– అల్లం నారాయణ

వార్తా సేకరణలో ఫీల్డ్ జర్నలిస్టులది ఎంతటి కీలక పాత్రనో... వార్తను తీర్చి దిద్దడంలో డెస్క్ జర్నలిస్టులది అంతే కీలక పాత్ర..

ఈ నేపథ్యంలో.. డెస్క్ జర్నలిస్టుల అక్రిడేషన్లు రద్దు చేయడం అంటే పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడమే..

పెద్ద పత్రికలకు పెద్ద చానళ్ల జర్నలిస్టులకు గుర్తింపు కార్డులను కోత విధించడం సరికాదు..

కేబుల్ ఛానల్ ను దారుణంగా నిర్లక్ష్యం చేశారు.. మండల స్థాయిలో పనిచేసిన జర్నలిస్టు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా భాగస్వాములు అయ్యారు.. తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకు పోవడంలో వారి పాత్ర గొప్పది.. వారిని గుర్తించిన నాటి సీఎం కేసీఆర్ అక్రిడేషన్లు సహా అన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారు..వారికి నేడు కనీస గుర్తింపు కూడా ఇవ్వకపోవడం అన్యాయము.. కరోనా వంటి కష్టకాలంలో జనులకు జర్నలిస్టులకు అండగా నిలిచింది నాటి మీడియా అకాడమీ నాటి కెసిఆర్ ప్రభుత్వమే,.

దేశంలో మరెక్కడా లేనివిధంగా,తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ నిధికి 100 కోట్ల నిధులు ఏర్పాటు చేయడానికి సంకల్పించి, నాటి కెసిఆర్ ప్రభుత్వం 42 కోట్లు కేటాయించడం జరిగింది.. మీరు అంతకంటే గొప్పగా ఏమైనా చేస్తే చేయండి కానీ ఉన్నవి కూడా తొలగించడం జర్నలిస్టుల నోట్లో మట్టి కొట్టడమే... పత్రికా యాజమాన్యాలు జర్నలిస్టులకు ఐడీ కార్డు ఇస్తున్నప్పుడు దానిమీద రిపోర్టర్ కం సబ్ ఎడిటర్ అనే ఉంటుంది.. మారిన కాలమాన పరిస్థితులలో జర్నలిస్టులు ఫీల్డ్ మీద డెస్క్ మీద మల్టీపుల్ గా పనిచేస్తారు...ఎవరిని ఎక్కడ వినియోగించుకోవాలో నిర్ణయించుకోవాల్సింది ఆయా పత్రికల చానల్లో యజమానులు ఎడిటర్లు మాత్రమే... ప్రభుత్వము కాదు..భవిష్యత్తులో జీవో నెంబర్ 252 ద్వారా పత్రికా సంస్థల యాజమాన్యాలకు కూడా సమస్యగానే మారుతుంది..

**అక్రిడేషన్ల కుదింపు.. రద్దు.. జర్నలిస్టు వృత్తికి తీరని నష్టం.. – అల్లం నారాయణ**

నాటి 239 జీవోలు ఉన్న లోపాలు ఏమిటో చర్చకు సిద్ధమా..?

అది సమగ్రమైన జీవో అని మేము నిరూపిస్తాం ..

డెస్క్ జర్నలిస్టుల మీద కక్ష తీర్చుకోవడం తప్ప మరొకటి కాదు ..

వారిని రెండవ శ్రేణి పౌరులుగా చూస్తూ మీడియా కార్డు పేరుతో వాళ్ళ అక్రిడేషన్ను హక్కును రద్దు చేయడం చూస్తూ ఊరుకోం.. జర్నలిస్టుల అందరి హక్కుల కోసం టియుడబ్ల్యూజే పోరాడడానికి ఎల్లవేళలా ముందంజలో ఉంటుంది..

**అందరితో కలిసి పోరాటం ఉధృతం చేస్తాం...అల్లం నారాయణ**

జర్నలిస్టులందరూ టియు డబ్ల్యూజే పోరాటంలో కలిసి ముందుకు రావాలి.. నేడు 33 జిల్లాలలో ఆయా జిల్లా కలెక్టర్ల ముందు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.. జర్నలిస్టుల ఐక్యతను చాటుదాం.. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే నినాదంతో పోరాటం చేసిన ఘనత టియు డబ్ల్యూ జే ,టీజేఎఫ్ దే .. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జర్నలిస్టుల హక్కులను కాపాడుకుందాం జై తెలంగాణ కాగా... గత కెసిఆర్ ప్రభుత్వంలో విడుదల చేసి తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆదర్శవంతంగా అమలుచేసిన నాటి జీవో నెంబర్ 239లో అంశాలను....నేటి. కాంగ్రెస్ ప్రభుత్వంలో విడుదల చేసిన వివాదాస్పదమైన 252 జీవో ను పోల్చుతూ... యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ వివరాలను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ...పెద్ద పత్రికలకు గత ప్రభుత్వం ఇచ్చిన మొత్తం కార్డులలో సగానికి సగం అక్రెడిటేషన్లు తగ్గించారని ఆరోపించారు.సాటిలైట్ చానళ్లు, స్మాల్ అండ్ మీడియం , చిన్న పత్రికలకు కూడా కోత విధించడం అన్యాయమని, కేబుల్ ఛానల్లకు ఏకపక్షంగా రద్దుచేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు.ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు అర్హత 10 ఎండ్లనుంచి 15 ఏండ్లకు పెంచడం సీనియర్ జర్నలిస్టుల హక్కులను హరించడమేనన్నారు.ఇంకా అనేక విధాలుగా జర్నలిస్టుల హక్కులను కాలరాస్తూ., ప్రభుత్వాన్ని పక్కదారి పట్టిస్తూ, వివాదాస్పద జీవో విడుదలకు కారణమైన మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 252 జీవో ను సవరించకుంటే జర్నలిస్టుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని మారుతి సాగర్ హెచ్చించారు.నేడు తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఫీల్డ్ మరియు డెస్క్ జర్నలిస్టుల కు పిలుపునిచ్చారు.

# గ్రామభివృద్ధిలో ఆర్థిక ప్రదాత శేఖర్ రావు

**నందనం గ్రామం కోసం లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన న్యాయవాది శేఖర్ రావు**
**ఆర్థికసాయం ఇచ్చే ప్రధాతలతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయి**
**స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచన మేరకు ఆర్థికసాయం చేసానంటున్న శేఖర్ రావు**
**సొంత గ్రామాలకు సాయం చేయడంలో మాతృ జన్మ ధన్యమవుతుంది**



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

నందనం గ్రామ అభివృద్ధి కోసం ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు సొంత నిధులను లక్ష రూపాయలు గ్రామభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ కార్యాలయనికి అందచేయడం ప్రత్యేకంగా అభిమానించే విషయం.నందనం గ్రామాన్ని అభివృద్ధి పరచడం కోసం కొత్తగా ఎన్నికైన సర్పంచ్ చేపట్టే పనులకు ఎంతోకొంత చేదోడువాడోదుగా సహాయపడుతుందనే సదుద్దేశంతో శేఖర్ రావు లక్ష రూపాయలు ఇవ్వడం గ్రామ ప్రజలు అభినందనలు వ్యక్తం చేశారు. అలాగే ప్రతి గ్రామంలో అభివృద్ధి చెందిన ప్రధాతలు విరాళాల రూపంలో అభివృద్ధి దాతలుగా వెలుగొందాలని ప్రముఖ న్యాయవాది పిలుపునివ్వడం జరిగింది. మన గ్రామం మన అభివృద్ధి అనే స్ఫూర్తితో ఆర్థికసాయం అందించడానికి ముందుకు వచ్చిన శేఖర్ రావును ఆదర్శంగా తీసుకోని ప్రతి గ్రామంలో ఇలాంటి అభివృద్ధి సహాయక ఆర్థిక వనరులు సేకరణ జరగాలని ఆశించడమైనది. ప్రతి చోట యువత స్వతహగా ముందుకు వచ్చి పలుసేవ కార్యక్రమాలు చేపడుతుండటం కూడా గ్రామభివృద్ధిలో భాగమైనవి భావిస్తూ తన మిత్రుడు స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచన మేరకు గ్రామభివృద్ధి కోసం సొంత నిధులను ఇచ్చానని తెలుపుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామస్థాయి అభివృద్ధి కోసం కేటాయించే నిధులతోపాటు గ్రామంలోని మౌలిక వసతులు అభివృద్ధి కోసం ఆర్థికంగా అభివృద్ధి చెందిన ప్రతిఒక్కరూ సహాయపడాలని పిలుపునివ్వడం జరిగింది. సొంత గ్రామానికి చేయూత నివ్వండి అనే స్ఫూర్తితో ఇతర దేశాలలో స్థిరపడిన సంపన్నులు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి వాళ్లవాళ్లకు తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందించి సొంత గ్రామాల అభివృద్ధి కోసం ముందుకు రావాలని తెలియచేయడం జరిగింది. గ్రామాలను అభివృద్ధి పరుచుకుందాం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుద్దామంటూ ప్రత్యేకంగా కోరడమైనది.

# విద్యార్థినులకు మార్గదర్శకంగా నిలుస్తున్న ప్రిన్సిపాల్ బీ.భాగ్యం

**జై భీమ్ న్యూస్ (కొమురం భీమ్)**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టీ) మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల%–%కళాశాల, కాగజ్‌నగర్‌లో ప్రిన్సిపాల్ బీ.భాగ్యం నాయకత్వం విద్యార్థినుల జీవితాల్లో వెలుగు నింపుతోంది. విద్య మాత్రమే కాదు ం ధైర్యం, ఆశ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు కలిగిన సమాజపరులైన పౌరులుగా తీర్చిదిద్దడమే ఆమె ధ్యేయంగా కొనసాగుతోంది. బీ.భాగ్యం పర్యవేక్షణలో ప్రతి విద్యార్థినిలోని ప్రతిభను గుర్తించి, ప్రత్యేక శిక్షణా పద్ధతుల ద్వారా వెలికితీసేందుకు కృషి చేస్తున్నారు. సైన్స్, ఆర్ట్స్, సాంకేతిక విజ్ఞానం, సృజనాత్మక కార్యక్రమాలతో పాటు జీవన నైపుణ్యాలు, సమస్యల పరిష్కార సామర్థ్యం, నాయకత్వం వంటి విలువలను కూడా బోధిస్తున్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సురక్షితమైన, సృజనాత్మక వాతావరణం విద్యార్థినులు తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరచేందుకు, కొత్త ఆవిష్కరణలకు దారితీస్తోంది. వర్క్‌షాప్‌లు, ప్రాజెక్టులు, స్పోర్ట్స్ మరియు పలు ప్రేరణాత్మక కార్యక్రమాల ద్వారా భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోడానికి మార్గదర్శనం అందిస్తున్నారు. ప్రిన్సిపాల్ బీ.భాగ్యం నాయకత్వం కేవలం విద్యతో పరిమితం కాకుండా మహిళా సాధికారత,సామాజిక సమానత్వం,బాధ్యతపై విద్యార్థినుల్లో చైతన్యం పెంపొందిస్తోంది. ఇక్కడ చదివిన విద్యార్థినులు సమాజానికి ఉపయోగపడే నాయకురాలిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారు. బీ.భాగ్యం కృషి, పట్టుదల, దృఢసంకల్పం వల్ల గురుకుల పాఠశాల విద్యార్థినిల జీవితాల్లో వెలుగు, ఆశ, స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తోంది. విద్యతో పాటు సంస్కారం, విలువలు,నిజాయితీ, ధైర్యం వంటి గుణాలను అలవర్చుకుంటూ, భవిష్యత్తులో సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలనే సంకల్పంతో విద్యార్థినులు ముందుకు సాగుతున్నారు.

# వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై మంత్రి ఆరా

**రిటైనింగ్ వాల్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశం**

**అమరావతి,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**




వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ప్రాజెక్ట్ సీఈ, ఎస్ఈ, ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. '7 కి.మీ టన్నెల్–2 లైనింగ్ పనుల్లో నేటికి 3.2 కి.మీ పూర్తయ్యింది. డిసెంబర్‌లో 456 మీటర్ల లక్ష్యానికి గానూ,432 మీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేశాం. మిగిలిన 3.6 కి.మీ లైనింగ్ 2026 జూన్ కల్లా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశిరచాం. టన్నెల్–2లో చిక్కుకొని ఉన్న టన్నెల్ బోరింగ్ మెషిన్ తొలగించడానికి నియమించిన కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. నివేదిక ప్రకారం టన్నెల్–2లో ఉన్న టీబీఎంను తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వెంటనే మొదలుపెట్టి, సీజన్ ముగిసేలోగా పూర్తి చేయాలని అధికారులకు, ఏజెన్సీకి ఆదేశాలు ఇచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2026 నాటికి వెలిగొండ పూర్తిచేయడమే లక్ష్యంగా పర్యవేక్షణ జరుగుతోంది' అని ఆయన అన్నారు.

# హెచ్-1 వీసాల్లో జాప్యంతో తీవ్ర ఆందోళన

**సమస్యను అమెరికా దృష్టికి తీసుకుని వెళ్లాం**
**విదేశాంగాశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి**

**న్యూఢిల్లీ, డిసెంబర్26(జై భీమ్ న్యూస్):**

అమెరికా హెచ్–1బీ వీసా అపాయింట్‌మెంట్ల షెడ్యూలింగ్‌లో జరుగుతున్న విపరీతమైన జాప్యం, ఆకస్మిక రద్దులపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వేలాది మంది భారతీయ నిపుణులు, విద్యార్థులు ఈ సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అమెరికా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. ఢిల్లీ, వాషింగ్టన్‌లోని అమెరికా అధికారులతో ఈ విషయంపై చర్చించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా వీసా ప్రక్రియలో నెలకొన్న అనిశ్చితి వల్ల భారతీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా డిసెంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం.. వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్ చేయాల్సి రావడం, క్షుణ్ణమైన తనిఖీల వల్ల ప్రక్రియ నెమ్మదించింది. దీనివల్ల గతంలో కొన్ని వారాల్లో పూర్తయ్యే స్టాంపింగ్ ప్రక్రియ ఇప్పుడు ఏకంగా 2026 వరకు రీషెడ్యూల్ అవుతున్నాయి. ఈ జాప్యం వల్ల వందలాది మంది టెక్కీలు సెలవులపై భారత్‌కు వచ్చి, తిరిగి వెళ్లలేక ఇక్కడే చిక్కుకుపోయారు. కేవలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే కాకుండా వారి కుటుంబ సభ్యులు ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కూడా ఈ జాప్యం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అనేక మందికి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉండగా, విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా అయ్యే పరిస్థితి నెలకొంది. గూగుల్, ఆపిల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ భారతీయ ఉద్యోగులకు వీసా స్టాంపింగ్ లేనిదే ప్రయాణాలు చేయవద్దని ఇప్పటికే అంతర్గత హెచ్చరికలు జారీ చేశాయి. అమెరికా వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమకు అనేక ఫిర్యాదులు వచ్చినట్లు భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఈ అంశం అమెరికా సార్వభౌమాధికార పరిధిలోనిదే అయినప్పటికీ.. తమ ఆందోళనలను అమెరికా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. కెనడాలో గుండెపోటు కారణంగా భారత సంతతి వ్యక్తి ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఘటనపైనా భారత్ స్పందించింది. ఆయన భారత సంతతి వ్యక్తే అయినప్పటికీ.. అతడికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఆ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతీనొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి వచ్చిందని, చివరకు ప్రాణాలు కోల్పోయారని బాధితుడి భార్య నిహారికా శ్రీకుమార్ ఆరోపించిన విషయం తెలిసిందే.

# భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

## రాష్ట్రపతి చేతుల మీదుగా బాల పురస్కార్ స్వీకరణ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. 14 ఏళ్లకే వరల్డ్ రికార్డ్స్ క్రియేట్ చేస్తున్న ఈ చిచ్చరపిడుగును.. ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ వరించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతడు శుక్రవారం ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నాడు. క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ అరుదైన గౌరవం లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఇటీవల ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ, 84 బంతుల్లో 190 పరుగులతో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్లో సత్తా చాటి.. రంజీల్లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడి (12)గా రికార్డు సాధించాడు. అలానే ఐపీఎల్–2025లో రాజస్తాన్ రాయల్స్ తరఫు వేగవంతమైన సెంచరీ నమోదు చేయడం ద్వారా మరోసారి వార్తల్లో నిలిచాడు. గుజరాత్ టైటాన్స్ వంటి పటిష్ట బౌలింగ్ విభాగం ఉన్న జట్టుపై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. ఐపీఎల్ చరిత్రలోనే చిన్న వయసులో ఈ ఘనత సాధించిన భారత తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం భారత అండర్–19 జట్టు తరఫున వైభవ్ ఆడుతున్నాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లలోనూ అండర్–19 వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదు చేశాడు. ఇటీవల అండర్–19 ఆసియా కప్–2025లోనూ, అలానే తాజాగా దేశీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ 2025–26లోనూ వైభవ్ దుమ్ములేపాడు. బుధవారం అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్.. 84 బంతుల్లో 190 పరుగులు సాధించాడు. తద్వారా లిస్ట్–ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగుల మార్కు దాటిన బ్యాటర్‌గా వరల్డ్ రికార్డును క్రియేట్ చేశాడు.దఇలా చిన్న వయసులోనే క్రికెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీని.. పిల్లలకు అందించే అత్యున్నత పురస్కారం ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌తో భారత ప్రభుత్వం సత్కరించింది. రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న వైభవ్ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. బాల్ పురస్కార్‌ను 5–18 ఏళ్ల మధ్య వయసు గల పిల్లలకు సాహసం, సంస్కృతి, వాతావరణం, నవకల్పనలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, క్రీడలు తదితర విభాగాల్లో అందజేస్తారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# నాలుగు నెలలుగా జీతాలు లేక ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ఆర్తనాదం

**డిసెంబర్ 31లోపు స్పెషల్ ఫండ్ విడుదల చేసి పెండింగ్ జీతాలు చెల్లించాలి**
**జేఏసీ ఎన్‌హెచ్‌ఎం హెచ్చరిక**

**హన్మకొండ, 26 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు గత నాలుగు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక, మానసిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని జేఏసీ ఎన్‌హెచ్‌ఎం ఒక ప్రకటనలో పేర్కొంది. జీతాలు లేకపోవడంతో ఉద్యోగులు ఒకవైపు విధులు నిర్వర్తించలేక, మరోవైపు కుటుంబాలను పోషించలేక తీవ్రమైన మనస్థాపానికి గురవుతున్నారని తెలిపింది. రాష్ట్రంలోని అతిపెద్ద పండుగలైన దసరా, దీపావళి, క్రిస్మస్ వంటి సందర్భాల్లో కూడా జీతాలు అందకపోవడంతో పండుగలు జరుపుకునే పరిస్థితి లేకుండా పోయిందని, ఇంటి అద్దె, పాల బిల్లులు, కరెంట్ బిల్లులు, కిరాణా ఖర్చులు, పిల్లల స్కూల్ ఫీజులు, వైద్య ఖర్చులు వంటి మౌలిక అవసరాలను కూడా తీర్చలేక ఉద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని జేఏసీ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై ఇప్పటికే ఎన్నోసార్లు ఎన్‌హెచ్‌ఎం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ,

NATIONAL HEALTH MISSION
राष्ट्रीय स्वास्थ्य मिशन

బ్యాంక్ టెక్నికల్ ఇష్యూ కారణంగా జీతాలు పడటం లేదని అధికారులు వివరణలు ఇస్తూ వస్తున్నారని, అధికారుల హామీలపై నమ్మకంతో ఉద్యోగులు ఈరోజు రేపు జీతాలు పడతాయని ఆశతో జీవనం కొనసాగించారని పేర్కొంది. అయితే ఇటీవల కొందరికి మాత్రమే జీతాలు పడగా, మరికొందరికి జీతాలు పడకపోవడం వల్ల ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ, ఆందోళన నెలకొందని తెలిపింది. ఈ నేపథ్యంలో హెల్త్ మినిస్టర్, ఫైనాన్స్ మినిస్టర్ తక్షణమే స్పందించి స్పెషల్ ఫండ్‌ను విడుదల చేసి పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలను డిసెంబర్ 31లోపు పూర్తిగా చెల్లించాలని జేఏసీ ఎన్‌హెచ్‌ఎం డిమాండ్ చేసింది. జీతాలు లేకున్నా సరే రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని, డాక్టర్ నుంచి ఫోర్త్ క్లాస్ ఉద్యోగి వరకు అందరూ అంకితభావంతో పనిచేస్తున్నారని గుర్తు చేసింది. ఇదిలా ఉండగా, కొందరు ఉద్యోగులను ముందస్తు సమాచారం ఇవ్వకుండా కాంట్రాక్ట్ విధానం నుంచి ఔట్‌సోర్సింగ్‌కు బదిలీ చేయడం ఉద్యోగ భద్రతను దెబ్బతీసే చర్యగా భావిస్తున్నామని, ఈ విషయంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా హెల్త్ మినిస్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరింది. అదేవిధంగా సెంట్రల్ గవర్నమెంట్ నార్మ్స్ ప్రకారం ప్రతి సంవత్సరం 5 శాతం ఇంక్రిమెంట్, ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి 8 శాతం లాయల్టీ బోనస్, ప్రతి మహిళా ఉద్యోగికి 180 రోజుల పైడ్ మేటర్నిటీ లీవ్స్ అమలు చేయాలని డిమాండ్ చేసింది. విధుల్లో ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదాలు లేదా అనారోగ్య కారణాలతో పలువురు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు మరణించిన ఘటనలను ప్రస్తావిస్తూ, ప్రతి ఉద్యోగికి క్యాష్‌లెస్ హెల్త్ కార్డ్,, ఇన్సూరెన్స్ సదుపాయం వెంటనే కల్పించాలని కోరింది. పై అన్ని డిమాండ్లలో మొదటి ప్రాధాన్యతగా పెండింగ్ జీతాలను స్పెషల్ ఫండ్ ద్వారా వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్ధృత పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని జేఏసీ ఎన్‌హెచ్‌ఎం స్పష్టంగా హెచ్చరించింది.

# మల్లన్న బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేలకు ఆహ్వానం



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర జనవరి 11 నుండి 18 వరకు జరగనున్న ఉత్సవాలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,ఈవో కందుల సుధాకర్,అర్చకులు ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అనంతరం వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిలను జాతరకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బోల్లేపల్లి మధుచంద్రగౌడ్,అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# 100 ఫీట్ల రోడ్డుపై సెంట్రల్ లైటింగ్ ప్రారంభించాలి

**తుఫాను నష్టాలకు పూర్తి పరిహారం చెల్లించాలి**
**సిపిఎం ఆధ్వర్యంలో హనుమకొండలో నిరసన**




**హన్మకొండ, 26 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

సిపిఎం పార్టీ హనుమకొండ మండల పశ్చిమ కార్యదర్శి వి. వీరన్న ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎస్.డి.డి కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, హనుమకొండ 100 ఫీట్ల రోడ్ కాలనీల అభివృద్ధి కమిటీల ఐకాస కన్వీనర్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామల గార్డెన్ నుండి సమ్మె నగర్ వరకు 100 ఫీట్ల రోడ్డుపై సెంట్రల్ లైటింగ్‌ను తక్షణమే ప్రారంభించాలి అని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలని, తుఫాను వల్ల నష్టపోయిన కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా వడ్డేపల్లి చెరువు నుండి అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి. గుడిసె వాసులకు ఇళ్ల పట్టాలు, ఇంటి నెంబర్లు మంజూరు చేయాలి. వరద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి అని నిరసనకారులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల మౌలిక వసతుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదని డాక్టర్ నల్లాని శ్రీనివాస్ విమర్శించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, వివిధ కాలనీల అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# కోకాపేట గౌడ భవనం నిర్మించాలి

**మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**హైదరాబాద్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్) :**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గౌడ కులస్తుల కోసం కోకాపేటలో 5 కోట్ల రూపాయలతో కేటాయించిన 5 ఎకరాల స్థలంలో ప్రభుత్వం వెంటనే గౌడ భవనాన్ని నిర్మించాలని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా)ఆధ్వర్యంలో గోపా స్వర్ణోత్సవాలను కాచిగూడ మున్నూరుకాపు సంఘం మ్యాడం అంజయ్య హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేకుమార్‌గౌడ్, శాషనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య హాజరయ్యారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో వైన్ షాపులలో 10 శాతం రిజర్వేషన్లు కేటాయించామన్నారు. కులవృత్తి ఆత్మగౌరవం పెంపొందించడం కోసం ట్యాంక్ బండ్‌పై నీరా కేఫ్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం వీటిని పట్టించుకోక పోవడంతో మరుగున పడుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మీసీ కమిషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, చక్రవర్తి, అంబాల నారాయణగౌడ్, కిషోర్‌గౌడ్, ప్లలె రవి, బాల్‌రాజుగౌడ్, జీవోపీఏ బండి సాయన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి జివి శ్రీనివాస్‌గౌడ్, రఘునాథ్‌గౌడ్, రామ్మోహన్‌గౌడ్, మీరయ్యగౌడ్, శారద గౌడ్, ఎన్.రమేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేస్తున్న అభివృద్ధే విజయానికి సోపానాలు

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ ముందుండి గెలిపించాలి**
**పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**

**ఆత్మకూర్, 26 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

పరకాల నియోజకవర్గంలో గత టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, దాడులు, దౌర్జన్యాలతో విసుగెత్తిన ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజాపాలనలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తనుగుల సందీప్ అధ్యక్షతన నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు కాకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలకే పరిమితమయ్యాయని విమర్శించారు. పరకాల నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేసి పట్టాలు పొందిన అంశాలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజల ముందు ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై



ఉందని మాదాసి శ్రీధర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం పరకాల నియోజకవర్గంలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని గడపగడపకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గత పది సంవత్సరాల పాలనలో ప్రజలు నరకయాతన అనుభవించారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇప్పుడు స్వేచ్ఛగా, ఆనందంగా జీవిస్తున్నారని చెప్పారు. గతంలో దోచుకున్న అవినీతి డబ్బును బీఆర్ఎస్ నాయకులు విచ్చలవిడిగా ఓట్ల కోసం ఖర్చు చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించగలిగితే, ఆ పార్టీకి డిపాజిట్ కూడా రాకుండా పోతుందని వ్యాఖ్యానించారు. నీతి, నిజాయితీ గల ప్రజాప్రతినిధులను ఎన్నికల్లో గెలిపించుకుంటే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తారని ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ సమావేశం అనంతరం యూత్ కాంగ్రెస్ తరఫున ఇటీవల ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు సర్పంచ్ గుండాల క్రాంతి, మౌలా, మంద శ్యామ్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మేకల అనిల్ యాదవ్, ఎండీ ఉస్మాన్, అచ్చ వర్ష, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, కొక్కరకొండ రాజు, నడికూడ మండల అధ్యక్షులు అప్పం కుమారస్వామి, సిలువేరు రాజు, పిట్టల రాజ్‌కుమార్, ప్రవీణ్, శ్రీకాంత్, ఖాసీం, కరీం, శివతో పాటు వివిధ మండలాల కమిటీ సభ్యులు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం పోరాట ఫలితమే నట్టల మందుల పంపిణీ

**మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు యాదవ్**

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

జిల్లాలోగొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో సర్వేలు. చేసి వచ్చిన సమస్యలపై మండల స్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు జరిగిన ఆందోళన పోరాట ఫలితమే నట్టల మందుల పంపిణీ జరుగుతుందని దీన్ని గొర్ల కాపల అందరూ ఉపయోగించుకోవాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు యాదవ్ అన్నారు. శుక్రవారం ఐనవోలు గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గొర్రెలకు నటల మందు ప్రారంభించడం జరిగింది సర్పంచ్ గారు మాట్లాడుతూ 26 నుండి 31 వరకు గొర్రెలు మేకలకు జిల్లా వ్యాప్తంగా నట్టల మందులు పంపిణీ జరుగుతుందని అన్ని గ్రామాలలో ఉన్న గొర్లు మేకలన్నిటికీ అందుబాటులో ఉంచి తాపించాలని ఆయన గొర్లకాపలకు పిలుపునిచ్చారు. సంఘం మండలంకార్యదర్శి నల్లబెట్టా చినరాజు మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న గొర్లు మేకలన్నిటికీ వేయించాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే 50 సంవత్సరాలు దాటిన గొర్ల కాపరులకు నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని గొర్లు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సీజన్ వారిగా వస్తున్న అన్ని రకాల రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని. సొసైటీ ఎన్నికలు జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు లేకుంటే గొర్ల కాపలందరి సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమాల సొసైటీ అధ్యక్షులు ఉడుత చేరాలు ఉపాధ్యక్షులు నల్లబెట్ట వెంకటయ్య ఉడుత వెంకటయ్య నల్లబెట్ట సోమయ్య కత్తుల రాజమల్లు ఉడుత చంద్రయ్య ఉడుత యాకయ్య ఉడుత రాజు నల్లబెట్ట రమేష్ ఉడుత అశోక్ చిన్న వెటర్నరీ డాక్టర్లు యాదగిరి ప్రభాకర్ దద్దు రమేష్ తదితరులు పాల్గొన్నారు





# ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందచేసిన హరిజనులు

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు**

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును శుక్రవారం ఐనవోలు గ్రామ హరిజనులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు.శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం దగ్గర తర తరాలుగా గ్రామ హరిజన కులస్థులకు ఉన్న దూప, దీపా, నైవేద్యపూ సేవ హక్కు కాదు అట్టి హక్కులను మా కులస్థులం అంత ప్రతి ఏటా అందరీ ప్రాతినిధ్యం వచ్చేలా వంతుల వారిగా పాత ఎల్లమ్మ ఆలయం ప్రాంగణంలో కొత్తగా నిర్మించి రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఎన్నడు.లేని విధంగా ఆలయంలోకి మమ్ములను అనుమతించకుండా స్థానిక పూజారులు అడ్డుకుంటున్నారు.అంతే కాక ప్రతియేట ఆలయ ప్రధాన ద్వారం వద్ద మేము చేసే దీపా,దూప, నైవేద్యం సేవ కార్యక్రమలు సైతం మమ్మలి చేయనీయకుండా అడ్డుకుంటూ మ జీవనోపాధినికి ఆటకం కలిగిస్తూ మమ్ములను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రామారితో తెలుపుతున్నాము...కావున తమరు దయగల వారైతే తర తరాలుగా రేణుకా ఎల్లమ్మ ఆలయంలో విధిగా మాకున్న సేవ విధులపై మాకున్న హక్కు యధావిధిగా కొనసాగిస్తూ మాకు న్యాయం వేడుకున్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండ మీకు న్యాయం చేస్తానన్నారు.

# రిపబ్లిక్ డే పరేడ్‌కు పింగిళి మహిళా కళాశాల ముగ్గురు ఎన్‌సీసీ క్యాడేట్ల ఎంపిక





**హనుమకొండ/కాజీపేట, 26 (జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలకు చెందిన ముగ్గురు ఎన్‌సీసీ క్యాడేట్లు 2026 జనవరి 26న న్యూఢిల్లీలో నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి తెలిపారు. రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికైన క్యాడేట్లు సికింద్రాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరుతున్న సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్‌లో కళాశాల అధ్యాపకులు, ఎన్‌సీసీ అధికారులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. 8వ గర్ల్స్ తెలంగాణ బెటాలియన్ నుంచి ఎంపికైన క్యాడేట్లలో పింగిళి కళాశాలకు చెందిన జీ. వెంకటలక్ష్మి (బి.ఎస్.సి ఎంపీసీ ఫైనల్ ఇయర్), సార్జెంట్ బి. త్రిష (బి.ఎస్.సి బీజెడ్‌సీ ఫైనల్ ఇయర్), ఏ. భార్గవి (బి.ఎస్.సి ఎంపీసీ రెండో సంవత్సరం) ఉన్నారని తెలిపారు. ఒకే కళాశాల నుంచి ముగ్గురు క్యాడేట్లు జాతీయ స్థాయి పరేడ్‌కు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ ద్వారా యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. క్యాడేట్ల క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కఠిన సాధన వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ డా. సువర్ణ, వైస్ ప్రిన్సిపల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం. అరుణ, డా. బి. యుగంధర్ తదితర అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడేట్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై కెసిఆర్ సమరశంఖం

**నిధులు, నీళ్లు, నియామకాలపై మరోమారు జంగ్**

**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభలు**

**పాలమూరు-రంగారెడ్డికి అన్యాయంపై నిలదీసే యత్నం**

**మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో సమీక్ష**

**గజ్వేల్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్ ):**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు సమరశంఖం పూరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయిన నేపథ్యంలో, మళ్ళీ 'నీళ్లు-నిధులు-నియామకాలు' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచే సమరం పూరించాలని చూస్తున్నట్లుగా తెలుస్తోంది. శుక్రవారం ఎర్రవల్లిలోని తన నివాసంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో ఆయన సుదీర్ఘంగా సమావేశమై పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేశారు. ప్రధానంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ నీటి కేటాయింపు లకు అంగీకరించడం ద్వారా దక్షిణ తెలంగాణ రైతాంగానికి తీరని అన్యాయం చేస్తోందని కేసీఆర్ మండిపడ్డారు. ఈ అన్యాయాన్ని ఎండగట్టడమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడానికి మూడు ఉమ్మడి జిల్లాల్లో మూడు భారీ బహిరంగ సభలను నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగిలో ఒక సభను, నల్గొండ జిల్లాలోని దేవరకొండ లేదా కొండమల్లేపల్లిలో రెండో సభను, మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యంత భారీ స్థాయిలో మూడో సభను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.రాబోయే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ బహిరంగ సభలను ప్రారంభించాలని కేసీఆర్ నేతలకు దిశానిర్దేశర చేశారు. సంక్రాంతి పండుగ కంటే ముందే ఒక సభను నిర్వహించి, పండుగ తర్వాత మిగిలిన రెండు సభలను పూర్తి చేయాలా? లేక మూడు సభలను సంక్రాంతి తర్వాతే వరుసగా నిర్వహిం చాలా అనే అంశంపై తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ముఖ్యంగా ఈ మూడు సభలకు కేసీఆర్ స్వయంగా హాజరై ప్రసంగించబోతుండటంతో అటు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గత పదేళ్ల తమ పాలనలో చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పోలుస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో వెనకడుగు వేయకూడదని ఆయన నేతలకు స్పష్టం చేశారు. ఈ సభల ద్వారా దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును తిరిగి నిరూపించుకోవాలని చూస్తోంది.

# ఆర్టీసీ మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగులకు శుభవార్త

## ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం

**అమరావతి,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్) :**

మెడికల్ అన్ ఫిట్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వంలో విలీనం అనంతరం మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని సర్కార్ నిర్ణయించింది. 2020 జనవరి 1 తర్వాత మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వనున్నారు. విలీనానికి ముందు మెడికల్ అన్ ఫిట్ అయిన డ్రైవర్లకు మాత్రమే ప్రత్యామ్నాయ ఉద్యోగాలిచ్చే విధానం ఉండదే. ఇకపై ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్లు, సహా మిగిలిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్పొరేషన్‌లో ఉండగా 21 కేటగిరీలో మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి ప్రత్నామ్నాయ ఉద్యోగాలు ఇవ్వనున్నారు. విలీనం తర్వాత కూడా 21 కేటగిరీల్లో మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలివ్వాలని సర్కార్ నిర్ణయించింది. మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి కండక్టర్, రికార్డు ట్రేసర్, అసిస్టెంట్ మెకానిక్ /శ్రామిక్ ఉద్యోగాలివ్వాలని నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీలో ఇచ్చే ఉద్యోగానికి అర్హత లేకపోతే ప్రభుత్వ విభాగాల్లో అర్హత బట్టి ఉద్యోగాలివ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కలెక్టర్ల ద్వారా ప్రభుత్వ విభాగాల్లో అర్హత మేరకు ఉద్యోగాలివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏ ఉద్యోగానికి అర్హత లేని వారికి అదనపు మానిటరీ ప్రయోజనాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. మెడికల్ అన్ ఫిట్ వల్ల వాలంటరీ రిటైర్డ్ అవ్వాలనుకునే వారికి అదనపు మానిటరీ ప్రయోజనాలు చేకూరేలా తదుపరి చర్యలు తీసుకోవాలని ఎపీపీటీడీ కమిషనర్‌కు ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది. అలాగే తదుపరి చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సర్కార్ ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి .కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఆర్టీసీలో ఉద్యోగులందరికీ ప్రయోజనాలివ్వడంపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వడంపై ఆనందం తెలుపుతున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆర్టీసీ ఎన్ఎంయూఎ నేతలతో పాటు ఆర్టీసీ ఈయూ, కార్మిక పరిషత్ నేతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# వేయిస్తంభాల గుడిని సందర్శించిన అడ్వకేట్ జనరల్

**హనుమకొండ,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్) :**

చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరస్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వారి సతీమణి బంధువులతో కలిసి సందర్శించారు. వారికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికి ఉత్తిష్టగణపతికి దర్శనం అనంతరం రుద్రేశ్వరస్వామికి వారి గోత్రనామాలులతో లఘు రుద్రాభిషేకం నిర్వర్తింపజేసి ఆలయ నాట్యమండపంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.అనిల్‌కుమార్ తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. వేదఆశీర్వచనం నిర్వర్తించి ఆలయప్రాశిస్త్యాన్ని ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేందర్‌శర్మ వారికి వివరించారు. సూర్య, విష్ణు ఆలయాల చరిత్ర నాట్యమండపం, స్తంభాలపై వెంట్రుక పట్టే అటువంటి రంధ్రాలు, జిట్టెడు ఆంజనేయస్వామి, తలకిందులచాప తలకిందుల మనిషి, అష్టదిక్పాలకులు గాయత్రిమాత, కళ్యాణమండపం విశేషాలను వారికి వివరించారు. వారు అద్భుతమైన శిల్పకళా అని తెలంగాణ రాష్ట్రంలో ఉండడం మనకు గర్వకారణమన్నారు. కాకతీయులు భారత సంస్కృతిని సాంప్రదాయాన్ని ప్రతిబింబించేవిధంగా అద్భుత శిల్పకలని అందించారని ఆయన పేర్కొన్నారు. వారసత్వ సంపదలను సమాజం కాపాడుకోవాలన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్‌శర్మ, సందీప్‌శర్మ, మణికంఠశర్మ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలను నిర్వర్తించారు. వారికి ఆలయ సిబ్బంది మధుకర్, రజిత,రామకృష్ణ సేవలందించారు. సెలవుదినం కావడంతో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చారు.

# పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

**జయశంకర్ భూపాలపల్లి,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్ ):**

పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి మాటలను కాంగ్రెస్ నాయకులే వెక్కిరిస్తున్నారని, కనుకనే ఆ పార్టీలో భవిష్యత్ లేదని కేసీఆర్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని, రాబోయే రోజుల్లో ఆ పార్టీ ఖాళీ అవ్వడం ఖాయమని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చతికిల పడ్డదని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 3వ వార్డు మాజీ కౌన్సిలర్ పిల్లలమర్రి శారద నారాయణ, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ రాజునాయక్ మాజీ ఎమ్మెల్యే గండ్ర, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న హరీశ్ రావు

**సంగారెడ్డి,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్ ):**

మాజీ మంత్రి హరీశ్ రావుమరోసారి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాములును గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమకు ఓటు వేయలేదనే ద్వేషంతో సర్పంచ్, ఆమె కుమారుడు ప్రసాద్ రెడ్డి రాములుకు చెందిన ఇంటిని జేసీబీతో ఈ నెల23వ తేదీన కూల్చివేశారు. దీంతో తమకు న్యాయం చేయాలని బాధితుడు హరీశ్ రావుతో మొరపెట్టుకున్నారు. స్పందించిన హరీశ్ రావు తనవంతుగా లక్ష రూపాయలను అందజేస్తాని హామీ ఇచ్చారు. కాగా, హరీశ్ రావు అందదించిన నగదును లక్ష రూపాయల నగదును శుక్రవారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు చేతుల మీద అందజేశారు. బాధిత కుటుంబానికి బీఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కెటిఆర్ సమక్షంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

**గజ్వేల్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్ ):**

పంచాయతీ ఎన్నికల ఫలితాలతో జోరందుకున్న బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు పెరిగాయి. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎర్రవల్లిలోని నివాసంలో శుక్రవారం వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో 150 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గులాబీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారిని కేటీఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీలో మేనేజర్‌పై గ్యాంగ్‌రేప్

**కంపెనీ సీఈవోతో పాటు మరో ఇద్దరి అరెస్టు**

**జైపూర్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్ ):**

రాజస్థాన్‌లోని ఓ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్న మహిళ గ్యాంగ్ రేప్‌కు గురైంది. ఈ ఘటన ఉదయ్‌పూర్‌లో జరిగింది. ఆ కేసుతో లింకున్న ప్రైవేటు కంపెనీ సీఈవోతో పాటు మరో ఇద్దర్ని అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఓ ప్రైవేటు కంపెనీలో సీఈవోగా చేస్తున్న జితేశ్ సిసోడియా.. వారం క్రితం బర్త్‌డే పార్టీ ఇచ్చాడు. ఆ పార్టీకి మహిళా మేనేజర్ కూడా హాజరైంది. ఈ కేసులో మరో మహిళా ఎగ్జిక్యూటివ్, ఆమె భర్త గౌరవ్ సిరోహి నిందితులుగా ఉన్నారు. గురువారం ముగ్గుర్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నాలుగు రోజుల కస్టడీలోకి తీసుకున్నారు. బీఎన్ఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద సుఖేర్ పోలీసు స్టేషన్‌లో కేసు బుక్ చేశారు. నిందితుల్ని రిమాండ్‌కు పంపినట్లు ఉదయ్‌పూర్ ఎస్పీ యోగేశ్ గోయల్ తెలిపారు. బర్త్‌డే పార్టీ ముగిసిన తర్వాత అతిథులు అందరూ వెళ్లిపోయారని, అయితే మహిళా ఎగ్జిక్యూటివ్ .. లేడీ మేనేజర్‌ను ఇంటి వద్ద డ్రాప్ చేస్తానని చెప్పింది. కారులో బాధిత మేనేజర్‌తో పాటు సిసోడియా,సిరోహి ఉన్నారు. దారిలో ఓ చోట ఆగి సిగరెట్లు కొన్నారని, ఆ సిగరెట్ తాగిన తర్వాత స్పృహ కోల్పోయినట్లు మేనేజర్ చెప్పింది. మరుసటి రోజు మళ్లీ నిద్ర లేచినట్లు పేర్కొన్నది. అయితే తనపై లైంగిక దాడి జరిగినట్లు అప్పుడు గుర్తించినట్లు ఆమె తెలిపింది.

# ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే

**ఢిల్లీ నాయకత్వం పిలుపుకోసం ఎదురు చూస్తున్నా**

**గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్**

**హైదరాబాద్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్) :**

ఎమ్మెల్యే రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఎప్పికైనా సొంతింటికి వెళ్లక తప్పదని చెప్పారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను బీజేపీకినిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు.ఏఅసెంబ్లీలో స్వేచ్ఛ కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేచ్ఛ ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేచ్ఛ ఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేచ్ఛ ఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది. నెల రోజుల్లో ఆయన కాషాయ కండువా కప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి.

# జిహెచ్ఎంసి పునర్విభజన ప్రక్రియను పూర్తి

**డీలిమిటేషన్‌కు తుది నోటిఫికేషన్‌ను విడుదల**

**హైదరాబాద్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్ ):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాలనా యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత కీలకమైన పునర్విభజన పక్రియను పూర్తి చేసింది. పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా పౌర సేవలను వేగవంతం చేసే ఉద్దేశంతో జిహెచ్ఎంసి డీలిమిటేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నూతన సంస్కరణల ప్రకారం భాగ్యనగరంలో ప్రస్తుతం ఉన్న 150 డివిజన్ల సంఖ్యను ఏకంగా 300కు పెంచుతూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. కేవలం డివిజన్ల సంఖ్యనే కాకుండా, పాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కు , 30 సర్కిళ్లను 60కి పెంచుతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మార్పుల వల్ల ఉప్పల్, కుత్బుల్లాపూర్, మల్కాజగిరి, శంషాబాద్, గోల్కొండ , రాజేంద్రనగర్ ప్రాంతాలు కొత్త జోన్లుగా ఏర్పడ్డాయి. ఈ పక్రియలో భాగంగా వార్డు స్థాయి కార్యాలయాల్లో కొత్త సర్కిల్ కార్యాలయాలు, ప్రస్తుత సర్కిల్ కార్యాలయాల్లో జోనల్ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ఈ పునర్విభజన పక్రియ అత్యంత పారదర్శకంగా సాగిందని, ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత ప్రజల నుండి సుమారు 6,000కు పైగా అభ్యంతరాలు రాగా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే ఈ తుది నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. నూతనంగా ఏర్పాటైన 12 జోన్లకు పాలనా సారథులుగా ప్రభుత్వం సమర్థులైన అధికారులను కమిషనర్లుగా నియమించింది. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా హేమంత్ సహదేవరావు, కూకట్‌పల్లికి అపూర్వ చౌహాన్, కుత్బుల్లాపూర్‌కు సందీప్ సుల్తానియా బాధ్యతలు స్వీకరించనున్నారు. అదేవిధంగా చార్మినార్ జోన్‌కు ఎస్. శ్రీనివాస్ రెడ్డి, మల్కాజగిరికి సంచిత్ గంగ్వార్, ఎల్బీ నగర్‌కు హేమంత్ కేశవ్ పాటిల్ నియమితులయ్యారు. ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా రాధిక గుప్త, సికింద్రాబాద్‌కు రవికిరణ్ , గోల్కొండ జోన్‌కు ముకుంద రెడ్డిలను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విప్లవాత్మక మార్పుల ద్వారా నగర పాలన నేరుగా ప్రజల ముంగిటకే వెళ్తుందని, మౌలిక సదుపాయాల కల్పన ,ల పరిష్కారంలో గతంలో ఎన్నడూ లేని విధంగా వేగం పుంజుకుంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ర్యాష్ డ్రైవింగ్‌తో ప్రమాదం: టెక్కీ మృతి

**హైదరాబాద్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

అతివేగం ఓ యువకుడి ప్రాణాన్ని బలి తీసుకుంది. నగరంలోని గచ్చిబౌలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువ సాఫ్ట్‌వేర్ ప్రాణాలు కోల్పోయాడు. వరంగల్ జిల్లాకు చెందిన పునీత్ యాదవ్ (23) గౌలిదొడ్డిలోని ఓ హాస్టల్‌లో ఉంటూ గచ్చిబౌలిలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. గత అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై పునీత్, అతడి స్నేహితుడితో కలిసి గౌలిదొడ్డి నుంచి గచ్చిబౌలికి వస్తున్నాడు. అయితే పునీత్ వేగంగా బైక్‌ను నడపడంతో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో పునీత్, అతడి స్నేహితులు కిందపడిపోయారు. బైక్ నడుపుతున్న పునీత్ యాదవ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న అతడి స్నేహితుడు మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని గాయపడ్డ వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే పునీత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సైబర్ నేరాల్లో కీలక నిందితుడి అరెస్ట్

### వేల సంఖ్యలో సిమ్ కార్డులు, కంప్యూటర్‌లు స్వాధీనం

**అమరావతి,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

సైబర్ నేరాలకు పాల్పడే కీలక నిందితుడిని ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి వేల సంఖ్యలో సిమ్ కార్డులతో పాటు, పలు కంప్యూటర్‌లు, ఇతర సాంకేతిక పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఇంటర్నేషనల్ మోసగాడిని అరెస్టు చేశామన్నారు. ఈ మోసాలకు పాల్పడేందుకు అనేక రకాల అధునాతన సాంకేతిక పరికరకాలు వాడుతున్నారని తెలిపారు. వారి నుంచి అనేక పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇంటర్నేషనల్ కాల్స్‌ను లోకల్ కాల్‌గా మార్చి చూపుతున్నారని.. దీంతో చాలా మంది కాల్స్ మాట్లాడటం ద్వారా మోసపోతున్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా పది వేల కోట్ల వరకు మోసం చేశారని.. ఒక్క ఏపీలో ఇరవై కోట్లు వరకు మోసం చేశారన్నారు. ఈ విధంగా అనేక దేశాల వారిని మోసం చేశారని... ఒకేసారి 64 సిమ్‌లతో వీరు కాల్స్ చేస్తున్నారని సీఐడీ డీజీ చెప్పారు. వేలకోట్ల రూపాయలు మోసాల ద్వారా దోచుకున్నారని తెలిపారు. సిమ్ బాక్స్ ద్వారా, మాడ్యూల్స్ ద్వారా వీరు ఆపరేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడ నుంచి కాల్ చేసేది తెలియకుండా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. టెలిగ్రామ్ యాప్ ద్వారా వీరు మోసపూరిత లింక్‌లు పంపిస్తున్నారని అన్నారు. ఫేక్ కేవైసీ చేసి ఈ ముఠా సిమ్ కార్డులు సంపాదిస్తున్నారని చెప్పారు. ఏ సిమ్ ఎప్పుడు ఎలా ఆపరేట్ చేయాలో టెలిగ్రామ్ యాప్ ద్వారా వారికి సంకేతాలు పంపుతారని.. ఇదంతా పెద్ద ఆర్గనైజ్ క్రైంగా జరుగుతుందని వివరించారు. ఇందులో చాలా మందికి భాగస్వామ్యం ఉందన్నారు. కొంతమంది తెలిసి, మరికొందరు తెలియక ఈ ముఠాతో భాగస్వామ్యం అవుతున్నారని.. ప్రజలు కూడా వీటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అజ్ఞాత వ్యక్తులు నుంచి వచ్చే కాల్స్ పట్ల అలెర్టుగా ఉండాలన్నారు. ఒక్క చోటే కూర్చుని అనేక దేశాల ప్రజలను వీరు మోసం చేస్తున్నారని సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ వెల్లడించారు.

# 42శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

### సిఎం రేవంత్‌కు ఆర్. కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు చేసిన తర్వాత నిర్వహించాలని కోరారు. అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిసి ప్రకారం స్థానిక సంస్థలలోని బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని సీఎం అమలు చేసి మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఎపిలో పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

### 11మందికి కొత్తగా పోస్టింగ్‌లు ఇచ్చిన ప్రభుత్వం

**అమరావతి, డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ పరిపాలన విభాగంలో కీలక బదిలీలు చోటుచేసుకున్నాయి. ఏపీ సర్కార్ మొత్తం 11 మంది మున్సిపల్ కమిషనర్లకు సంబంధించిన బదిలీలు, కొత్త పోస్టింగ్స్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కూటమి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలతో పలు పట్టణాల్లో పరిపాలనా మార్పులు అమల్లోకి వచ్చాయి. ఈ బదిలీలతో మున్సిపల్ పరిపాలనలో సమర్థత పెంచడం, పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. వివిధ పట్టణాల్లో కొత్త అధికారుల నియామకంతో పరిపాలనా వ్యవస్థలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. కొత్త బదిలీల్లో భాగంగా పార్వతీపురం మున్సిపల్ కమిషనర్‌గా డి. పావనిని నియమించింది.. అనంతపురం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌గా ఎం. అంజయ్యకు పోస్టింగ్ ఇచ్చింది. తిరుపతి అదనపు మున్సిపల్ కమిషనర్‌గా యు. శారదాదేవిని నియమించింది. పెడన మున్సిపల్ కమిషనర్‌గా డి. కొండయ్య బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ సహాయ కమిషనర్‌గా ఎం. మంజునాథ్ గౌడ్‌ను నియమించింది. చీరాల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ రషీద్‌ను బదిలీ చేసింది. ఆయన స్థానంలో డేనియల్ జోషెఫ్‌ను చీరాల మున్సిపల్ కమిషనర్‌గా నియమించింది. నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ ఎస్. బేబీని మత్స్యశాఖ రెవెన్యూ విభాగానికి కేటాయించింది. నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్‌గా జి. వెంకటరామిరెడ్డిని నియమించింది. కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పి. శ్రీధర్‌ను నియమించింది. ప్రస్తుతం కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న పి. కృష్ణమోహన్ రెడ్డిని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ లో రిపోర్ట్ చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యింది

### గజ్వేల్ నియోజకవర్గంలోనే సర్పంచ్‌లు గెలవలేదు
### కెఇఆర్‌కు అందుకే గుబులు పట్టుకుంది
### మంత్రి వివేక్ వెంకటస్వామి ఎద్దేవా

**మెదక్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యిందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అందుకే కేసీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి.. గజ్వేల్ లో తొంభైకి పైగా స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారని అన్నారు. దీంతో కేసీఆర్ గుండెల్లో గుబులు మొదలైందని ఎద్దేవా చేశారు. ఓటమిని భరించలేక తోలు తీస్తా అని కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలకు దిగుతున్నారని అన్నారు. కేసీఆర్ తనను గెలిపించిన గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోలేదు కానీ తోలు తీస్తాడంట. గతానికంటే ఎక్కువగా దుబ్బాక లో 56 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. సిద్దిపేటలో సర్పంచ్ క్యాండిడేట్ దొరకడమే కష్టంగా ఉండేది.. కానీ ఇప్పుడు ప్రతి స్థానంలో అభ్యర్థిని పెట్టాం కొన్ని గెలిచాం అన్నారు. కార్యకర్తల కష్టం వల్లే ఇన్ని స్థానాలు గెలుపొందాం అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పథకాలపై ప్రజలలో మంచి స్పందన ఉందన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి వారి కష్టాలు, సమస్యలు తెలుసుకోండి. అప్పుడే నాయకుడికి ప్రజలకు మధ్య బాండింగ్ ఏర్పడుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎక్కువ నిధులు , ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వమని ముఖ్యమంత్రి కోరానని అన్నారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు బలం లేదు అన్నారు.. ఇరవై వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందాం. గెలిచిన సర్పంచులందరినీ ముఖ్యమంత్రితో కలిపిస్తా.. మీ శ్రమ



గొప్పది.. కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ సర్పంచ్ ఎన్నికల్లో చూపించారని వారిని అభినందించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

### ఆరా మస్తాన్ రెండోసారి విచారణ
### సిట్ విచారణకు సహకరిస్తానని చెప్పిన మస్తాన్


**హైదరాబాద్,డిసెంబర్ 26(ఆర్ఎన్ఎ):**

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో భాగంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, 'ఆరా' పోల్ స్ట్రాటజీస్ సంస్థ వ్యవస్థాపకుడు ఆరా మస్తాన్‌ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక దర్యాప్తు బృందం శుక్రవారం విచారించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన నూతన సిట్ ఈ విచారణ ప్రారంభించింది. ఈ విచారణ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే రెండు సార్లు పోలీసులు ఆరా మస్తాన్‌ను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈసారి విచారణలో భాగంగా ఆయన గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లను తిరిగి పరిశీలించి, కన్ఫర్మేషన్ కోసం అదే ప్రశ్నలను మరోసారి అడిగినట్లు తెలుస్తోంది. సిట్ అధికారులు 2020 సంవత్సరం నుంచి ఆరా మస్తాన్ వివిధ కీలక రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో మాట్లాడిన ఫోన్ కాల్స్ రికార్డింగ్స్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ కాల్ డేటా ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? జరిగితే ఎవరి ఆదేశాల మేరకు జరిగింది? అనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. సిట్ అధికారుల విచారణ అనంతరం ఆరా మస్తాన్ మీడియాతో మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ తనను ఈరోజు విచారణకు రావాలని పిలిచిందని అన్నారు. అధికారుల పిలుపు మేరకే తాను హాజరయ్యానని తెలిపారు. గతంలో అడిగిన ప్రశ్నలనే మరోసారి అడిగి, తన వాంగ్మూలాన్ని నిర్ధారించు కున్నారని వెల్లడించారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను స్పష్టమైన సమాధానాలు ఇచ్చానని చెప్పుకొచ్చారు. తన ఫోన్ ట్యాపింగ్ 2020 సంవత్సరం నుంచే జరుగుతోందన్న అనుమానం ఉందని తెలిపారు. అప్పటి నుంచి తన కాల్స్, కమ్యూనికేషన్‌పై నిఘా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని విచారణలో సిట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిందని ఆరా మస్తాన్ అభిప్రాయపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు విచారణ మరింత సమగ్రంగా, స్పష్టంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. నూతన సిట్ దర్యాప్తు ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే ఒక స్పష్టమైన దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని సిట్ అధికారులు తనకు చెప్పారని అన్నారు. తాను చట్టపరమైన ప్రక్రియలకు పూర్తిగా సహకరిస్తానని, నిజాలు బయటకు రావాలన్నదే తన ఆకాంక్ష అని ఆరా మస్తాన్ స్పష్టం చేశారు. ఈ కేసులో సిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తోండటంతో రానున్న రోజుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని రాజకీయ, న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది ఫలితం రాష్ట్ర రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఆళ్లగడ్డ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

### కారును ఢీకొన్న ట్రావెల్ బస్సు
### ప్రమాదంలో నలుగురు హైదరాబాదీల మృతి
### ప్రమాదంపై మంత్రి జనార్ధన్ రెడ్డి ఆరా

**నంద్యాల,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**



ఆళ్లగడ్డ మండలం నల్లగట్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ట్రావెల్స్ బస్సు ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో వేగంగా దూసుకెళ్లిన కారు.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న సీజీఆర్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. దీంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మృతులంతా హైదరాబాద్ వాసులుగా తెలుస్తోంది. మృతిచెందిన వారిని గుండురావు(60), శ్రావణ్ (22), నరసింహ, బన్నీగా గుర్తించారు. తోటి ప్రయాణికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను రక్షించి స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలిస్తున్నారు. మరోవైపు ఘటనా స్థలాన్ని డీఎస్పీ ప్రమోద్ కుమార్ సైతం పరిశీలించారు. ఈ ప్రమాదంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మృతిచెందడం అత్యంత దురదృష్టకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తరచూ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్న క్రమంలో ప్రయాణికులు, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి జనార్దన్ రెడ్డి సూచించారు.

# రేవంత్ మెరిట్ కోటా సిఎం

### కెటిఆర్ మేనేజ్‌మెంట్ కోటా మంత్రి
### కెసిఆర్ పిట్టకథలు చెప్పి రాష్ట్రాన్ని దోచాడు
### కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లో ప్రజలు బుద్ధి చెప్పారు
### కెటిఆర్ ఇకనైనా విమర్శలు మాని నిర్మాణాత్మకంగా పనిచేయాలి
### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా

**హైదరాబాద్,డిసెంబర్ 26(ఆర్ఎన్ఎ):**

రేవంత్ రెడ్డి మెరిట్ కోటాలో సీఎం అయితే... నువ్వు మేనేజ్‌మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చావంటూ కేటిఆర్‌ను ఉద్దేశించి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. అదే కోటాలో వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే అయి.. మంత్రి అయ్యావంటూ వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా జడ్పీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా గెలిచి.. ప్రస్తుతం సీఎం అయ్యారని వివరించారు. మెరిట్ కోటా,పేమెంట్ కోటా, మేనేజ్‌మెంట్ కోటా ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి అయిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎప్పుడు అధికారం తమకే ఉంటుందని బీఆర్ఎస్ హయాంలో నియంత పాలన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఓడించి ఇంటికి పంపారని చెప్పారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేతిలో మీకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ స్వీకరించాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐరెన్ లెగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అభివర్ణించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుండుసున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో తాను ఏదో పొడిచానని చెప్పుకున్న కేటీఆర్‌ను కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు. పిచ్చి ఆలోచనలు మానుకోవాలంటూ కేటిఆర్‌కు ఆయన హితవు పలికారు. నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించాలంటూ బిఆర్ఎస్ నేతలకు సూచించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకుని రావాలంటూ కేటీఆర్‌కు తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాను కేటీఆర్ తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాలని కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. తాను బూతులు మాట్లాడతానంటూ కేటీఆర్ అంటున్నారన్నారు. కట్టే, కొట్టే, తెచ్చే అనేది మీ కుటుంబానికి వర్తిస్తుందంటూ కేటీఆర్‌కు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మీరు వంచించ లేదా? అని కేటిఆర్‌ను సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమకారుడి అవతారం ఎత్తి, పిట్ట కథలు కట్టి, సీఎం పదవిని అధికారాన్ని చేపట్టి.. రాష్ట్రాన్ని అప్పుల చేసి మీ కుటుంబానికి సంపద తెచ్చారని విమర్శించారు. హైడ్రా చేస్తున్న పనుల పట్ల హైదరాబాద్ నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో నాలాలను కబ్జాలు చేసి ఇళ్ళు నిర్మించారని.. దాంతో వానాకాలం వస్తే ఇళ్లనీ మునిగి ప్రజలకు ఆస్తి నష్టం వాటిల్ల లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాలనీలు, పార్కులను కబ్జాలు చేసి దండుపాళ్యం ముఠాలా దోచుకున్నారని మండిపడ్డారు. మీరు కబ్జాలు చేసి దోచుకున్న వాటిని హైడ్రా కూల్చివేస్తుందని హెచ్చరించారు. ప్రజల కోసం హైడ్రా కూల్చివేతలు చేపడుతోందని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇళ్ళు ప్రజలకు ఇచ్చారా..? అని కేటీఆర్‌ను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం అంటే నగదు ఇవ్వడం కాదని.. మహిళలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం ద్వారా కోటి మంది మహిళలు కోటీశ్వరులు అవుతారని కేటీఆర్‌కు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోదాహరణగా వివరించారు.

# వివాహితకు వేధింపులు

### వ్యక్తిని చెప్పలతో కొడుతూ పోలీసులకు అప్పగింత

**నిజామాబాద్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్) :**

వివాహితను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాన్సువాడలో ఓ మహిళను ఏనుగు రవీందర్ రెడ్డి ప్రధాన అనుచరుడైన దేవేందర్ రెడ్డి కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ విషయం సదరు మహిళ ఆమె భర్తకు చెప్పడంతో దేవేందర్ రెడ్డికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ క్రమంలో దేవేందర్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీతో పాటు లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. బాన్సువాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తున్న మహిలను దేవేందర్‌రెడ్డి వేధింపులకు గురిచేస్తున్నాడు. నెలరోజులుగా దేవేందర్‌రెడ్డి వేధింపులు భరించలేక సదరు మహిళ తన భర్తకు విషయం చెప్పింది. గురువారం కూడా మహిళను దేవేందర్‌రెడ్డి వేధిస్తుండగా ఆమె భర్త అక్కడికి చేరుకొని అతడిని పట్టుకున్నాడు. తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన దేవేందర్‌రెడ్డిని దవాఖాన నుంచి నడిరోడ్డుపై చెప్పులతో కొడుతూ పోలీసు స్టేషన్ వరకు తీసుకెళ్లి, పోలీసులకు అప్పగించాడు. బాధితురాలిని, ఆమె భర్తను కాంగ్రెస్ నాయకుడు బుజ్జగించే ప్రయత్నం చేసినా ఫలితంలేకపోయింది. సాయంత్రం బాధిత కుటుంబ సభ్యులు పోలీసుస్టేషన్‌కు వెళ్లినట్టు సమాచారం.

# మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు





**మా అయ్య పేరు బరాబర్ చెప్పకుంటా**
**రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు**
**దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో**
**ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు**
**ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి**
**బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు**
**సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్**

**హైదరాబాద్, డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. బ్యాగులు మోసి జైలుకెళ్లి.. పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఢిల్లీకి సంచులు మోసి పదవులు కాపాడుకుంటున్నాడని ఆరోపించారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడపోయాయని అడిగితే నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా అంటున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నీ లాగుల తొండలు ఇడుస్తా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లుపొల్లు తిడతానని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన మొరుగుతున్నాడని అన్నారు. అమ్మ గీతమ్మ రేవంత్ రెడ్డిని కట్టేయ్.. లేదంటే ఎవరినన్న కరిచేలా ఉన్నాడని విమర్శించారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రాకుండా చేస్తానని రేవంత్ రెడ్డి శపథం చేస్తున్నాడని తెలిపారు. జనవరి 1 నుంచి మహిళలకు రూ.2500 ఇస్తానని శపథం చేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే.. అనిల్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దమ్మంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని అరికెపూడి గాంధీకి సవాలు విసిరారు. ఎమ్మెల్యే పేరులో గాంధీ మాత్రమే ఉందని.. కానీ చేసేది భూకబ్జాలు అని విమర్శించారు. అల్విన్ కాలనీలో సమావేశం పెడతామంటే ఫంక్షన్ హాలు యజమాని బెదిరించాడని తెలిపారు. హైదరాబాద్ చరిత్రలో ఎవరితో సంబంధం లేకుండా బీఆర్ఎస్‌కు జీహెచ్ఎంసీ కార్పొరేషన్‌ను అప్పజెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని 23 ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. హైదరాబాద్ వాసులందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌కు పట్టం కట్టారని తెలిపారు. 40శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సరైన నాయకులకు అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. స్థానిక నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో కొట్లాడి పనులు చేయిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు గెలిస్తే కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేస్తారంటా అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను ఎన్ని ముక్కలు చేసినా ఓట్లు వేసేది ప్రజలే అని అన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు భూకబ్జాలు చేస్తున్నాడని కేటీఆర్ అన్నారు. మంత్రి కొడుకుపై కేసు పెట్టిన అబీబుల్లాఖాన్‌ను బదిలీ చేశారని తెలిపారు. గన్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కూతురే స్వయంగా చెప్పిందని గుర్తుచేశారు.

## ఢిల్లీ కాలుష్యంపై సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన

**పర్యావరణవేత్తలే పరిష్కారం కనుగొనాలి**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచిక ప్రమాదకర స్థాయిలో నమోదైంది. అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగా నమోదయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని నగరంలో తీవ్ర కాలుష్యంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలుష్య సంక్షోభానికి పర్యావరణ నిపుణులు సమర్థవంతమైన పరిష్కారాన్ని కొనుగొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉపశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు అవసరం. ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారుతున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉందని అన్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శుక్రవారం ఉదయం రాజధాని నగరంలో గాలి నాణ్యత గణనీయంగా క్షీణించింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 305గా నమోదైంది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 390గా నమోదైంది. బవానాలో 379, నరేలా ప్రాంతంలో 356, ఆర్కే పురంలో 320గా ఏక్యూఐ నమోదైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగ్గా నమోదైంది. ఔ÷ూఎ÷ ద్వారకలో 253, అరబిందో మార్గ్ (258), మందిర్ మార్గ్ (234), ఎఉఎ విమానాశ్రయం ÷3 (239)గా గాలి నాణ్యత నమోదైంది.



## సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

**అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది.కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

**టెక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

**మెదక్, డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్) :**

వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలని మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. టేక్మాల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్, పరిశీలించారు. వైద్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరికి అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు

**ప్రేమించి పెళ్లి చేసుకున్నా..నిత్యం అనుమానమే**
**పెట్రోల్ పోసి భార్యకు నిప్పటించిన దుర్మార్గుడు**

**హైదరాబాద్,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ నగరంలోని నల్లకుంటలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను అనుమానంతో ఓ కిరాతకుడు దారుణంగా హత్య చేశాడు. అది కూడా పిల్లల ముందే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. భార్యపై విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. అడ్డువెళ్లిన కూతురును కూడా మంటల్లోకి తోయగా ఆమె తృటిలో తప్పించుకుంది. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. నల్గొండ జిల్లా హుజురాబాద్‌కు చెందిన దంపతులు వెంకటేశ్, త్రివేణి నల్లకుంటలో నివాసం ఉంటున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరికి ఓ కూతురు, కుమారుడు ఉన్నారు. అయితే ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను వెంకటేశ్ తరచూ అనుమానిస్తుండే వాడు. ఈ విషయంపై భార్యను తీవ్రంగా వేధించేవాడు. వారి మధ్య తరచూ గొడవలు జరిగేవి. తాజాగా భర్త వేధింపులు తాళలేక భార్య త్రివేణి పుట్టింటికి వెళ్లింది. దీంతో అక్కడికి వెళ్లిన వెంకటేశ్.. తాను మారానని, ఇకపై బాగా చూసుకుంటానంటూ నమ్మించి త్రివేణిని హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. అయితే తీసుకొచ్చిన కొద్దురోజులకే ఆమెను అతి దారుణంగా చంపేశాడు. ఎప్పటిలాగే అనుమానంతో భార్యతో గొడవకు దిగి విచక్షణ మరిచి ఆమెపై దాడి చేశాడు. అంతటితో ఆగకుండా త్రివేణిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అడ్డుకున్న కూతురినీ మంటల్లో తోసేసిన వెంకటేశ్ అక్కడి నుంచి పరారయ్యాడు. అరుపులు, కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసి ఇద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే త్రివేణి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కూతురు స్వల్పగాయాలతో బయటపడింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలించారు. కేవలం 12 గంటల్లోనే వెంకటేశ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. . బాగా చూసుకుంటానని నమ్మించి తమ కుమార్తెను ఇలా దారుణంగా చంపేశాడంటూ త్రివేణి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అనుమానంతో భార్యను హత్య చేసి భర్త జైలు పాలవడంతో.. ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలిపోయారు. తల్లి కోసం చిన్నారులు విలపిస్తున్న తీరు అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది.

## విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి

**బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి**
**నిమ్మకూరు పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భువనేశ్వరి**

**విజయవాడ,డిసెంబర్ 26(జై భీమ్ న్యూస్):**

విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్దపెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తె అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు. ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు.ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు.గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.6కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న 30 పడకల ఆస్పత్రికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని భువనేశ్వరి ప్రారంభించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా




# క్రేజీ టాక్‌తో సాగుతున్న కొత్త సినిమాలు

**క్రిస్మస్‌కు విడుదలైన చిన్ని సినిమాల దూకుడు**

క్రిస్మస్ పండుగ సందర్భంగా టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద చిన్న చిత్రాల సందడి నెలకొంది. విభిన్న కథాంశాలతో వచ్చిన ఈ సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విజయవంత అయ్యాయి. అయితే ఈ చిత్రాల తొలిరోజు వసూళ్ల వివరాలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇందులో శ్రీకాంత్ తనయుడు రోషన్ నటించిన ఛాంపియన్ కలెక్షన్లలో అగ్ర స్థానంలో ఉండగా.. ఆది శంబాల, ఈషా, దండోరా చిత్రాలు తర్వాతి స్థానంలో నిలిచాయి. శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా, ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో వచ్చిన పీరియాడిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'ఛాంపియన్'. ఫుట్‌బాల్ క్రీడ నేపథ్యంలో సాగే ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. రోషన్ నటనకు మంచి మార్కులు పడటంతో, తొలిరోజే ప్రపంచవ్యాప్తంగా రూ. 4.5 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి రోషన్ కెరీర్‌లోనే బెస్ట్ ఓపెనింగ్స్‌గా నిలిచింది. ఈూలా కాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆది సాయికుమార్ 'శంబాల'తో సాలిడ్ కంబ్యాక్ ఇచ్చారు. యుగంధర్ ముని దర్శకత్వంలో వచ్చిన ఈ సూపర్ నాచురల్ థ్రిల్లర్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తోంది. సైన్స్ మరియు దైవత్వం మధ్య సాగే ఈ చిత్రం మొదటి రోజు రూ. 3.3 కోట్ల వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద నిలకడగా కొనసాగుతోంది. హెబ్బా పటేల్, అరుణ్ ఆదిత్ ప్రధాన పాత్రల్లో నటించిన హారర్ థ్రిల్లర్ 'ఈషా'. బన్నీ వాస్, వంశీ నందిపాటి సమర్పణలో వచ్చిన ఈ సినిమా ముఖ్యంగా క్లైమాక్స్ ట్విస్ట్‌లతో ఆడియన్స్‌ను భయపెట్టిస్తోంది. క్రేజీ ప్రమోషన్స్ కారణంగా ఈ చిత్రం తొలిరోజు రూ. 2.18 కోట్ల వసూళ్లను తన ఖాతాలో వేసుకుంది.నటుడు శివాజీ ప్రధాన పాత్రలో, గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం 'దండోరా'. విడుదలకు ముందు వివాదాలు చుట్టుముట్టినా, విడుదలయ్యాక సినిమాలోని కంటెంట్ బాగుండటంతో పాజిటివ్ టాక్ వస్తోంది. ఈ చిత్రం మొదటి రోజు సుమారు రూ. 1.50 కోట్లు వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. ఇక క్రిస్మస్ సెలవులకు తోడు న్యూ ఇయర్ హాలిడేస్ కూడా దగ్గర పడుతుండటంతో, ఈ చిత్రాల వసూళ్లు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.

# దండోరాను ఆదరించండి

**ప్రేక్షకులకు నటుడు శివాజీ వినతి**

'దండోరా'ను ఆదరించిన ప్రేక్షకులకు చిత్రబృందం ధన్యవాదాలు తెలిపింది. థియేటర్‌లో ఆడియన్స్ స్పందన చూస్తుంటే గూస్‌బంప్స్ వచ్చాయని దర్శకుడు మురళీకాంత్ అన్నారు. పల్లె కథగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'దండోరా' పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా చిత్రబృందం సక్సెస్‌మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా నటుడు శివాజీ మాట్లాడుతూ.. 'కొన్ని తరాలకు ఒకసారి ఇలాంటి సినిమా వస్తుంది. రెండురోజుల ముందు ప్రీమియర్స్ పడిన్లటైతే కలెక్షన్లు వేరేలా ఉండేవి. సెన్సార్ వల్ల విడుదల ఆలస్యమైంది. 'దండోరా' గురించి 2026 మొత్తం కూడా మాట్లాడుకుంటారు. విదేశాల్లో కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నన్ని రోజులు నేను నిద్రపోయింది కేవలం రెండు గంటలే. ఎందుకంటే ముఖం ఉబ్బుగా ఉండాలని నిద్ర మానుకున్నాను. సినిమా మొత్తం నిద్రముఖంలానే ఉంటుంది. నా పాత్రకు నేను అలా కనిపించకపోతే డైరెక్టర్ దెబ్బతింటాడు. నిద్రమానుకోమని డైరెక్టర్ నాకు చెప్పలేదు.. కానీ, నేనే అలా చేశా. సినిమా కోసం ప్రతి ఆర్టిస్టూ ప్రాణం పెడతారు. అలా చేసిన సినిమానే 'దండోరా'. దయచేసి నా వ్యక్తిగత విషయాల వైపు వెళ్లకండి. నేను వాటి గురించి విడిగా చూసుకుంటాను. వాటివైపు వెళ్లకుండా ఈ సినిమాను ప్రమోట్ చేయండి. లేదంటే ఆ నింద నేను మోయాల్సి వస్తుంది. ఈ సినిమా గురించి మాత్రమే మాట్లాడండి. కావాలంటే నేను థియేటర్‌కు వస్తాను. ఏం మాట్లాడాలన్నా నేను థియేటర్‌లో మాట్లాడతాను. మంచి సినిమాను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆర్టిస్టుకు ఉంటుంది' అని అన్నారు. నేను మూడేళ్లుగా 'దండోరా' కోసం కష్టపడ్డాను. ఆ శ్రమకు తగిన ఫలితం స్క్రీన్‌పై కనిపించింది. డిసెంబర్ 25న చాలా సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. కథపై మాకున్న నమ్మకంతోనే పోటీకి భయపడకుండా విడుదల చేశాం. ఇది మూడున్నరేళ్ల కష్టం. ఈవెంట్‌లలో రెండుమూడు మాటలు దొర్లితే వాటి ఆధారంగా సినిమాను జడ్జ్ చేయకండి' అని దర్శకుడు మురళీకాంత్ కోరారు. థియేటర్‌కు వచ్చి సినిమా చూసి అభిప్రాయాన్ని తెలపాలన్నారు.




# కలెక్షన్లలోనూ ఛాంపియన్

యంగ్ హీరో రోషన్ నటించిన తాజా చిత్రం 'ఛాంపియన్' థియేటర్లలో సూపర్ జోష్‌తో దూసుకెళ్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా 25న ప్రేక్షకుల ముందుకు రాగా, ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో బాక్సాఫీస్ వద్ద 'ఛాంపియన్' కలెక్షన్స్ భారీగా నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా రోషన్ కెరీర్‌లోనే ఈ సినిమాకు బెస్ట్ ఓపెనింగ్స్ రావడం విశేషంగా మారింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం నైజాం ఏరియాలోనే రూ. 2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇక వరల్డ్ వైడ్ ఫస్ట్ డే కలెక్షన్స్ దాదాపు రూ. 4.5 కోట్ల గ్రాస్ వరకు చేరి అందరిని ఆశ్చర్యపరిచింది. రోషన్ గత చిత్రాలతో పోలిస్తే ఇదే అతడి కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్ రికార్డ్‌గా నిలిచింది. ఈ సినిమాకు స్వప్న సినిమాస్ వంటి పెద్ద బ్యానర్ సపోర్ట్, దర్శకుడు ప్రదీప్ అద్వైతం అందించిన పవర్‌ఫుల్ టేకింగ్ ప్రధాన బలాలుగా నిలిచాయి. అలాగే మలయాళ బ్యూటీ అనస్వరా రాజన్ నటనకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. కథ, యాక్షన్ సీక్వెన్సులు, ఎమోషనల్ ఎలిమెంట్స్ సమతుల్యంగా ఉండటంతో సినిమా చూసినవాళ్లు బాగుందని చెప్పడం వల్ల వర్డ్ ఆఫ్ మౌత్ బలంగా స్ప్రెడ్ అవుతోంది. సోషల్ మీడియాలో కూడా 'ఛాంపియన్'కు పాజిటివ్ బజ్ కొనసాగుతోంది. రివ్యూలు అనుకూలంగా రావడంతో టికెట్ బుకింగ్స్ వేగంగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావంతో వీకెండ్ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సంగీత దర్శకుడు మిక్కీ జె మేయర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి మరింత ఎనర్జీని అందించగా, మురళీ శర్మ, సంతోష్ ప్రతాప్ వంటి నటుల పర్ఫార్మెన్స్‌లు కథకు అదనపు బలం చేకూర్చాయి. మొత్తం మీద 'ఛాంపియన్' సినిమా రోషన్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తూ, బాక్సాఫీస్ వద్ద జెట్ స్పీడ్‌లా దూసుకెళుతుంది.







# ధురంధర్ కలెక్షన్ల దూకుడు

**వెయ్యికోట్ల క్లబ్‌లో చేరిన మూవీ**

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. తాజాగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరి భారతీయ సినిమా రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 21 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1006.7 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు ఇండియాలో రూ. 789.18 కోట్ల గ్రాస్ (రూ. 633.5 కోట్ల నెట్) వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం ఓవర్సీస్ మార్కెట్‌లో రూ. 217.5 కోట్ల మార్కును దాటి దూసుకుపోతోంది. దీంతో అత్యధిక వసూళ్లు సాధించిన మొదటి 10 భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్' 9వ స్థానంలో నిలిచింది. అలాగే రణబీర్ కపూర్ 'యానిమల్' రికార్డులను ఈ చిత్రం అధిగమించింది.'ఉరి' వంటి సెన్సేషనల్ హిట్ ఇచ్చిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, మాధవన్ వంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. 1999 కాందహార్ విమానం హైజాక్, 2001 పార్లమెంట్ దాడి వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. మరోవైపు ఈ సినిమా సీక్వెల్ వచ్చే ఏడాది మార్చి 19న ఈద్ కానుకగా విడుదల కాబోతుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే సంచలనం సృష్టించగా, రెండో భాగాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేయనున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM